క్లుప్తంగా

వైభవంగా వార్షికోత్సవం

● వెండితొడుగు విరాళం



ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: మండల పరిధిలోని చింతగుర్తిలోని శ్రీ సీతారామాలయంలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం కల్యాణమండపంపైన శిఖర స్థాపన, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, అమ్మవార్లకు బోనాల సమర్పించి ప్రత్యేక వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్రం గుంటూరుకు చెందిన అబ్బూరి ప్రవీణ్‌కుమార్, స్వరూపరాణి దంపతులు సీతమ్మ తల్లికి రూ.3.5 లక్షలతో వెండి తొడుగు వితరణగా అందజేశారు. ఆదివారం సీతారాముల కల్యాణం సందర్భంగా గ్రామంలో వేడుకల అనంతరం భక్తులకు అన్నదానంకు రూ.1.5లక్షల విరాళంగా అందించినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఆలయంలో మండపం ప్రారంభం

రఘునాథపాలెం: మండల పరిధిలోని వీవీపాలెంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో దాతలు అందజేసిన రూ.20 లక్షలతో నిర్మించిన మండపాన్ని శనివారం అర్చకులు ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. గ్రామానికి చెందిన కుతుంబాక జనార్దన్‌రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మండపం నిర్మాణానికి ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

పరామర్శ



పరామర్శిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

ఖమ్మం సహకారనగర్: పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఇటీవల అస్వస్థతకు గురైన సంఘం రాష్ట నాయకులు దుబాకుల శ్రీనివాసరావు సతీమణి సుభాషిణిని శనివారం పరామర్శించారు. నగరంలోని ముస్తాఫానగర్‌లో శ్రీరామ్‌హిల్స్‌లో నివాసముంటున్న శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొమ్మినేని అనిల్, ప్రధానకార్యదర్శి ముత్తినేని సురేష్, నాయకులు మట్టా శ్రీనివాసరావు, శిరీష, సోందు, డీవీ.రామన్, బి.వీరేందర్, చంద్రశేఖర్, విష్ణు నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాది అరెస్ట్ సరికాదు

ఖమ్మం లీగల్: న్యాయవాది ఎస్‌కె.లతీఫ్‌ను అరెస్ట్ చేయడం సరికాదని జిల్లా బార్ అసోసియోషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశమై అరెస్టును ఖండించారు. తమ ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న తన భార్య, కూతురిని లేపి తనను అరెస్ట్ చేసి, వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారని లతీఫ్ తెలిపారు. ఈ మేరకు న్యాయవాద సంఘాలు ఐలు, ఐఏఎల్, టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లీగల్ సంఘాలు ఖండించాయి.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్టు
వినోద	మ్యాడ్ స్క్వేర్
సాయిరాం	సారీ
ఆదిత్య	రాబిన్‌హుడ్
శ్రీనివాస	ఎల్2: ఎంపురాన్, ఆదిత్య 369

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	28		20
బెండకాయ	24	పాలకూర	4
పచ్చిమిర్చి	38		20
కాకర	28	చుక్కకూర	4
బీర	48		20
దొండ	18	తోటకూర	4
పొట్లకాయ	34		20
చిక్కుడు	80	గోంగూర	4
గోరుచిక్కుడు	44		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	46		320
క్యారెట్	28	పుదీన	1
క్యాప్సికం	54		20
బీట్‌రూట్	26	-ఖమ్మం వ్యవసాయం	

కల్యాణం చూతము రారండి

● శ్రీరామనవమికి ఆలయాలు ముస్తాబు
● చలువ పందిళ్లు, విద్యుద్దీపాలతో అలంకరణ

నేడు (ఆదివారం) జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి అంతా సిద్ధమైంది. ఈ మేరకు వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, షామియానాలు వేశారు. ఆలయాలను పూలదండలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. ఇప్పటికే కల్యాణ తలంబ్రాలను సిద్ధం చేయగా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: వేడుకలకు ఏర్పాటు చేసిన పందిరి



నేలకొండపల్లి: పూలు సిద్ధం చేస్తున్న భక్తులు



ఖమ్మంరూరల్: ముగ్గులు వేస్తున్న మహిళలు



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో..

పట్టువస్త్రాల సమర్పణ



పట్టు వస్త్రాలు అందజేస్తున్న మేయర్ నీరజ

ఖమ్మం మామిళ్లగూడెం: శ్రీరామనవమి సందర్భంగా జరగబోయే కల్యాణ మహోత్సవానికి ఖమ్మం బైపాస్ రోడ్డు రాపర్తినగర్‌లోని అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం మేయర్ పూనకొల్లు నీరజ చేతుల మీదుగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, వెటర్నరీ డిపార్ట్‌మెంట్ జేడీ వెంకటనారాయణరావు, ఆలయ వ్యవస్థాపకులు నందుల వరలక్ష్మి శ్రీనివాస శర్మ, విజయలక్ష్మి, కూచిపూడి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు ప్రారంభం..



వేడుకల్లో భాగంగా పూజలు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ సెంటర్‌లో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల వివాహ తంతు వేడుకలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. నదీ జలాలను ఊరేగించి స్వామి వార్లకు అభిషేకాలు చేశారు. పండితులు వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా రాముల వారిని పెండ్లి కుమారునిగా, సీతమ్మను పెండ్లి కుమార్తెగా చేశారు. స్వామి వారికి, అమ్మవారికి ఎదుర్కోలు ఉత్సవాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. స్వామి వారి కల్యాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వేములపల్లి నగేష్, వజ్రపు రామ్మోహన్‌రావు పర్యవేక్షణలో కల్యాణంలో వినియోగించే తలంబ్రాలను కలిపారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎస్ఈ, అధికారులు

ఖమ్మంవ్యవసాయం: పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంచడంతో అత్యవసర సేవలందించే ప్రభుత్వ వైద్యశాలకు ప్రయోజనాలు ఉంటాయని, సబ్‌స్టేషన్ పరిధిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని విద్యుత్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి అన్నారు. మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంలో భాగంగా నగరంలోని ప్రధాన ప్రభుత్వాస్పత్రిలో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. శనివారం నుంచి నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను నిర్వహణలోకి తీసుకురాగా ఎస్ఈ శ్రీనివాసచారి సంస్థ టెక్నికల్ బృందం పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనితీరును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డీఈ బాబురావు, ఖమ్మం టౌన్ డివిజన్ డీఈ నంబూరి రామారావు, ఎంఆర్‌టీ డీఈ భద్రూ పవార్, టౌన్-2 ఏడీఈలు యాదగిరి, రమేష్, ఏఈలు వెంకన్న, బోజ్య తదితరులు ఉన్నారు.

భూ మాఫియా ఆటలు సాగవు

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



మాట్లాడుతున్న కూనంనేని

ఖమ్మంఅర్బన్: సాగుచేసుకునే రైతులకే భూమి దక్కాలని చారిత్రిక పోరాటం చేసిన ఖమ్మం జిల్లా గడ్డ మీద భూ మాఫియా ఆటలు సాగవని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నగరంలోని పుట్టకోటలో అక్రమంగా భూములు కాజేస్తున్నారని కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో శనివారం భూ కబ్జా వ్యతిరేక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు తరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న రైతుల వద్ద నుంచి భూమిని లాక్కోవడం అన్యాయమన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..... పుట్టకోట రైతులకు న్యాయమైన పోరాటాలకు సీపీఎం మద్దతు ఉంటుందన్నారు. సీపీఐ నాయకుడు బాగం హేమంతరావు మాట్లాడుతూ.. సమగ్ర భూ సర్వే జరిపి, అనుభవదారులకు భూమిపై హక్కు కల్పించే వరకు పోరాటాన్ని ఆపేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్.జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, చోటేబాబా, నరిసింగరావు, పోటు కళావతి, సలాం, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, శివరామకృష్ణ, పగడాల మల్లేష్ ఉన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖమ్మంక్రైం: నగరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాల్వొడ్డులోని తోట రామారావు కాంప్లెక్స్ ఎదుట ఉన్న బస్‌షెల్టర్‌లో 35 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు పేర్కొన్నారు.

అప్రజాస్వామిక విధానాలను తిప్పికొట్టాలి

ఖమ్మంవన్‌టౌన్: కట్టుబొట్టు, తిండి, పూజలపై ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బీజేపీ పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పికొట్టాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. శనివారం బీజేపీ విధానాలను నిరసిస్తూ జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని 30, 31వ డివిజన్లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎర్రం బాలగంగాధర తిలక్, కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సాధు రమేష్‌రెడ్డి, కన్నం ప్రసన్నకృష్ణ, సత్యనారాయణ, పాలకుర్తి నాగేశ్వరరావు, శంకర్‌నాయక్, బొమ్మ ఉదయ్, శివ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దు

నేలకొండపల్లి: బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ జె.మానిక్‌రావ్ హెచ్చరించారు. మండల తహసీల్‌లో శనివారం డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని, ప్రతీ కార్డుదారుల బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్‌రావు, బీ.రవి, డీలర్ల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం అందించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాలవర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేలమట్టమయ్యాయని, తక్షణమే నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చి కల్లాల్లో నిలిచిపోయిన వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు నీటి పాలయ్యాయని, రైతులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని, తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే నష్ట పరిహారం విషయంలో నిబంధనలను సడలించాలని కోరారు.

పోలేపల్లిని మరో లగచర్ల కాకుండా చూడాలి

ఖమ్మంరూరల్: మండలంలోని పోలేపల్లి దళిత, బీసీ రైతులకు న్యాయం చేసి మరో లగచర్ల కాకుండా చూడాలని తెలంగాణా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు అన్నారు. ఈ మేరకు శనివారం పోలేపల్లి, గోళ్లపాడులలో భూములు కోల్పోతున్న రైతులను, పొలాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 50 ఏళ్ల క్రితం దళితులు, బీసీలు, సన్న చిన్నకారు రైతులు ఎస్‌ఎస్పీ కాల్వ నిర్మాణానికి మట్టి కోసం భూములు ఇచ్చారని, అయితే వారిని ఆభూముల నుంచి వెళ్లగొట్టడానికి కుట్ర జరుగుతోందన్నారు. ఒకవేళ ఇదే జరిగితే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోహన్‌రావు, మద్ది వెంకటరెడ్డి, కొండం కరుణాకర్, రాంబ్రహ్మం గౌడ్, వెంకన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో కడుపునిండా భోజనం



భోజనం చేస్తున్న రాయల, పువ్వాళ్ల తదితరులు

కూసుమంచి: పేదలకు ప్రభుత్వం రేషన్‌దుకాణాలతో ఇస్తున్న సన్నబియ్యంతో కడుపునిండా భోజనం చేయగలుగుతారని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని జుజుల్‌రావుపేట గ్రామంలో కణతాల ఉమా ఇంట్లో వండిన సన్నబియ్యం భోజనాన్ని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లో కలిసి రుచి చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇది చారిత్రాత్మక పథకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, రమేష్‌రెడ్డి, కణతాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యతను చాటినప్పుడే గుర్తింపు



కామేపల్లి: బహుమతులు అందజేస్తున్న ఇన్‌చార్జి డీఈఓ సత్యనారాయణ

కామేపల్లి: విద్యార్థులు తమలోని నైపుణ్యతను చాటినప్పుడే గుర్తింపు లభిస్తుందన్ని ఇన్‌చార్జి డీఈఓ సామినేని సత్యనారాయణ అన్నారు. శనివారం కామేపల్లిలోని గీతాంజలి విద్యాలయం వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రసంశాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పెమ్మా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కేశా వీరన్న, రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమణ, జిల్లా అధ్యక్షుడు గుగ్రం కాంతారావు, జిల్లా సెక్రటరీ ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ అమిరినేని దయానంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మంఅర్బన్: ఖమ్మంలోని బొమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో ప్రతిభ చాటారు. ఇటీవల ఎంబీఏ విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్న విద్యార్థుల్లో 75 శాతం మందికి పైగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కాలేజీ చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రతిభ చాటిన విద్యార్థులను కాలేజీలో అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సత్యప్రసాద్, కార్యదర్శి ఉదార్ శ్రీధర్, ప్రిన్సిపాల్ భిక్షపతి, కిరణ్‌జ్యోతి, రంజిత్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



ఖమ్మంక్రైం: పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సీపీ, తదితరులు

భారత మాజీ ఉపరాష్ట్రపతి దివంగత డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంవ్యవసాయం: ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో..



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో..



ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో..



ఖమ్మం లీగల్: బార్ అసోసియేషన్ హాల్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రాజగోపాల్



ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్, టీజీవోస్ ఆధ్వర్యంలో..



ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపల్ కార్యాలయంలో..

నివాళి..

కూసుమంచి: నాయకన్‌గూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ముదిరెడ్డి గోపాల్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీలు ఎడవెల్లి ముత్తయ్య, జూకూరి గోపాలరావు, బెల్లం శ్రీనివాస్, రామసహాయం బాలకృష్ణారెడ్డి, కొమిరెల్లి అలింగ గోవిందరెడ్డి, ఎండి.హఫీజుద్దీన్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రాల్లో ఖాళీ కుండలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో కేఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో ఖాళీ కుండలను ఉంచారని, వాటిల్లో మంచినీటిని ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం 42వ డివిజన్‌లోని నిజాంపేట ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సందర్శించి ఖాళీ కుండలను గుర్తించారు. ఈ మేరకు క్యాన్లతో నీటిని తీసుకొచ్చి కుండల్లో పోసి ప్రజలకు అందజేశారు.

ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నిందితుల అరెస్ట్

ఖమ్మంక్రైం: కీలకమైన జంట హత్య కేసులోని నిందితులకు బెయిల్ పూచీకత్తుల కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నలుగురు నిందితులను ఖమ్మం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో గతేడాది డిసెంబర్‌లో దంపతుల హత్య కేసులో అరెస్ట్ జైల్లో ఉన్న నిందితులకు బెయిల్ ఇప్పించేందుకు పూచీకత్తు అవసరమైంది. దీంతో ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ సంతకం, పంచాయతీ కార్యాలయం ముద్రను ఫోర్జరీ చేసి నకిలీ ఆస్తి వాల్యుయేషన్ ఫోర్జరీ పూచీకత్తులను తయారు చేసి న్యాయస్థానానికి సమర్పించి, న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించారు. జైల్లో ఉన్న నిందితులతో పాటు బానోత్ భరత్ (వ్యవసాయం), నూనావత్ రవి (వ్యవసాయం), షేక్ లతీఫ్ (న్యాయవాది), పోట్లపల్లి సురేశ్ (స్టాంపుల తయారీ)ను ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ వాంకుడోత్ రవితేజ ఫిర్యాదుపై అరెస్ట్ చేసినట్లు బాలకృష్ణ తెలిపారు. వారికి ఒకటో అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఇద్దరు జమానత్, రూ.10 వేల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేశారు.

టీజేఎస్ సదస్సును జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని టీజేఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ వి.బాబు కోరారు. ఈ మేరకు శనివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు జంగిపల్లి రవి, నరసింహారావు, నాగేశ్వరరావు, మోహన్, దేవదాసు, గణేష్, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.